ఆహ్లాదం.. ఆరంభం..

నేడు ఇల్లెందు కొత్త కాలనీలో చిల్డ్రన్స్‌పార్క్ ప్రారంభం

- 2018–19లో మంజూరైన టీయూఎఫ్ఐడీసీ నిధులు
- రూ. 1.36 కోట్ల నిధులతో పార్క్ నిర్మాణం
- మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే కోరం చేతుల మీదుగా ప్రారంభానికి ఏర్పాట్లు


కొత్త కాలనీలోని చిన్న పిల్లల పార్క్


పార్కులో ఆట పరికరాలు

ఇల్లెందు: ఎట్టకేలకు నేడు పట్టణంలోని కొత్త కాలనీలో చిల్డ్రన్స్ పార్క్ ప్రారంభోత్సవం జరగబోతుంది. టీయూఎఫ్ఐడీసీ 2018–19 సంవత్సరానికి మంజూరైన రూ.1.36 కోట్ల నిధులతో పార్క్ నిర్మించారు. కాలనీ ప్రజలకు ముఖ్యంగా చిన్నారులకు ఆహ్లాదం పంచేందుకు ఈ పార్క్ ఎంతగానో ఉపయోగపడనుంది. పార్క్‌లో వ్యాయాయం కోసం జిమ్, వాకింగ్ ట్రాక్, ఆహ్లాదం కోసం గార్డెన్, అలసట తీరేందుకు గజీబులు, (గుడిసెలను పోలిన ఇళ్లు) కూర్చునేందుకు బల్లాలు ఏర్పాటు చేశారు. ఈ పార్క్‌లో సోలార్ లైటింగ్ వెలుగులు, నీటి కోసం బోర్లు, మోటార్లు కూడా ఏర్పాటు చేశారు.

వ్యాయామం కోసం...

పార్క్‌లో జిమ్ ఉండటంతో అటు ఆహ్లాదం, ఇటు వ్యాయామంకు అవకాశం ఉంది. వాకర్స్ ప్రతీ రోజు వాకింగ్ చేసుకునేలా ట్రాక్ నిర్మాణం చేశారు. అక్కడక్కడ కూర్చునేందుకు సిమెంట్ బల్లాలు ఉన్నాయి. అదేవిధంగా వ్యాయామం కోసం ఓపెన్ జిమ్‌ను ఏరాటు చేశారు. సేద తీరేందుకు అందమైన గజీబులు ఏర్పాటు చేశారు. పచ్చగడ్డితో లాన్ నిర్మించారు. దీంతో పార్కుకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఇలా హంగులతో ఏర్పాటైన ఈ పార్కును నేడు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించనున్నారు.


ఓపెన్ జిమ్

ఫెన్సింగ్‌తో రక్షణ..

బయట నుంచి జంతువులు రాకుండా పార్క్ చుట్టూ ఫెన్సింగ్ నిర్మించడంతో రక్షణగా మారింది. అదేవిధంగా రెండువైపులా ఆహ్లాదానికి మొక్కలు పెంచుతున్నారు. సుమారు 2 ఎకరాల స్థలంలో పార్క్ నిర్మాణం చేయగా ఈ పార్క్‌లో బర్త్‌డే వేడుకలు, చిన్నారుల ఆటా పాటల సందడికి ఉపయోగించుకునేలా ఏర్పాట్లు చేశారు.

పనులన్నీ పూర్తి చేయాలి



పార్క్ నిర్మాణం పూర్తయితే ఈ కాలనీకి ఎంతో ఉపయోగం ఉంది. చిన్నారులు చదువు తర్వాత ఇలాంటి ప్రదేశాలకు చేరి ఆటలు అడుకునే అవకాశం ఉంటుంది. చిన్న పిల్లలు పార్క్ నిర్మాణం చేయటం ఈ ప్రాంతానికి హైలెట్‌గా నిలుస్తుంది. ప్రారంభోత్సవం జరిగినా మిగిలిన పనులు మాత్రం పూర్తి చేయాలి.

– కాశంగి హరికృష్ణ, కొత్త కాలనీ

కాలనీకి అందం వచ్చినట్లే..



పార్క్ వల్ల ఆర్అండ్ఆర్ కాలనీకి అందం వచ్చింది. చిన్నపిల్లలకు పార్క్ నిర్మాణం ఎంతో ఉపయోగంగా ఉంటుంది. చిన్న పిల్లలతో పాటు పెద్దలు ఈ పార్క్‌లో సేద తీరే అవకాశం ఉంటుంది. ఈ పార్క్ నిర్మాణం పూర్తయిన తర్వాత కాలనీకి కొత్త కళ ఉట్టిపడుతుంది.

– కడకంచి పద్మ, కౌన్సిలర్, ఆర్అండ్ఆర్ కాలనీ, ఇల్లెందు

నేడు ప్రారంభం..



పట్టణంలోని కొత్త కాలనీలో చిల్డ్రన్స్ పార్క్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్యలు సోమవారం ప్రారంభించనున్నారు. రూ.1.36 కోట్లతో చేపట్టిన ఈ పార్క్ నిర్మాణంలో అన్ని వసతులు ఏర్పాటు చేశాం. భవిష్యత్‌లో ఈ పార్క్ కొత్త కాలనీకి కొత్త అందాన్ని ఇస్తుంది.

– దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, చైర్మన్, ఇల్లెందు మున్సిపాలిటీ

క్లుప్తంగా

రెసిడెన్షియల్ పాఠశాల తనిఖీ


భోజనాన్ని పరిశీలిస్తున్న ప్రభుదయాళ్

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం పట్టణ పరిధి పాత కొత్తగూడెంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పథకంలో భాగంగా నిర్వహిస్తున్న అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆదివారం కొత్తగూడెం నోడల్ అధికారి డాక్టర్ ప్రభుదయాళ్ తనిఖీ చేశారు. మెనూ, పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు సబ్బులు, పెన్సిళ్లు, బ్యాగులు, దుస్తులు, రబ్బర్లు అందజేశారు. అలాగే, స్వీట్లు పంపిణీ చేసి శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు.

నేడు, రేపు జోనల్ మీట్

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెంలోని రుద్రంపూర్ జెడ్పీఎస్ఎస్‌లో నేడు(సోమ), మంగళవారాల్లో జోనల్ స్పోర్ట్స్ జరగనుందని హెచ్ఎం బాలాజీ తెలిపారు. సింగరేణి సౌజన్యంతో నిర్వహించే ఈ పోటీలకు చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం, టేకులపల్లి, సుజాతనగర్ మండలాల్లోని పాఠశాలల విద్యార్థులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఖో-ఖో, వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయని తెలిపారు.

'ఆశ' స్కాలర్‌షిప్‌ను సద్వినియోగం చేసుకోండి

కొత్తగూడెంఅర్బన్: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారు అందిస్తున్న 'ఆశ' స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ.యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు గత సంవత్సరంలో సాధించిన పరీక్షా ఫలితాల్లో 75 శాతం మార్కులు పొంది, కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షల లోపు ఉన్న వారు అర్హులన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు అక్టోబర్ 1 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సన్మానం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఇల్లెందురూరల్: మండలంలోని బోయితండా పంచాయతీ లక్ష్మినారాయణతండా గ్రామ ప్రభుత్వ పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గ్రామస్తులు ఆదివారం ఘనంగా సన్మానించారు. తొమ్మిదేళ్లపాటు ప్రధానోపాధ్యాయుడు బాలాజీ, ఉపాధ్యాయులు పార్వతి, సరోజిని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తేజావత్ లక్ష్మి తదితరులు గ్రామంలో అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ బానోత్ రవి, మాజీ సర్పంచ్ బానోత్ సంతు, రాఘవులు, సీతారాం, ఆజీర్మ మోహన్, కోటేష్, హచ్చా, రవి, శంకర్, సుధాకర్, బద్య, రాందాస్, హుస్సేన్, మాలు, ధర్మ, సంపత్, పాల్గొన్నారు.

ట్యూషన్ మాస్టర్‌కు..


సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం మున్సిపాలిటి పరిధిలోని రామవరంలో మహేశ్వరీ ట్యుటోరియల్స్ గురువులు దంగేటి శ్రీరామ్మూర్తి దంపతులను 1992–93 పూర్వ విద్యార్థులు సన్మానించారు. అబ్బాస్, నాగశిరోమని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉన్నారు.

సరుకుల పంపిణీ


సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్, పూసుపల్లి పంచాయతీల్లోని ప్రజలకు జిల్లా ఎంపీటీసీ సంఘం మాజీ అధ్యక్షురాలు కొల్లుపద్మ, కొండలరావులు ఆదివారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్పీ గోబ్లల్ స్టాఫ్ వేర్ కంపెనీ రాకేష్ టీం వారి సహకారంతో సరకులు, దోమ తెరలు పంపిణీ చేయటం సంతోషంగా ఉందన్నారు. కొల్లు సంపత్‌కుమార్, రాకేష్, నాగేందర్, సతీష్, రోబిన్‌సింగ్, హరికృష్ణ తదితరులు ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి


మాట్లాడుతున్న తాండ్ర వినోదరావు

పాల్వంచరూరల్: నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవాలంటే రానున్న కాలంలో బీజేపీని ఆశీర్వదించాలని పార్టీ నాయకులు తాండ్ర వినోదరావు కోరారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని జగ్గుతండాలో పార్టీ సభ్యత్వాల నమోదు ప్రక్రియను అయిన ప్రారంభించి నవభారత్ సెంటర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అన్ని బూత్‌ల్లో విరివిగా పార్టీ సభ్యత్వాలను నమోదు చేసి పార్టీ బలోపేతం కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించాలంటే బూత్ స్థాయిలో బీజేపీకి బలమైన కార్యకర్తలు ఉండాలన్నారు. నాయకులు బుడగం రవికుమార్, దున్నపోతుల రాజు, క్రాంతికుమార్, వంశీ, వీరన్న, ప్రతాప్, కాలువ సుధాకర్, ప్రసాద్, రామానాయుడు, రహీం, బాలు పాల్గొన్నారు.

బూడిద తరలింపునకు అవకాశం కల్పించాలి

పాల్వంచ: కేటీపీఎస్ నుండి బూడిద తరలించేందుకు ముగ్గురు గిరిజనులకు మాత్రమే అవకాశం కల్పించారని, అలాకాకుండా కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో బూడిద ఆధారిత ఉత్పత్తుల తయారీతో జీవిస్తున్న గిరిజనేతరులకు కూడా అవకాశం కల్పించాలని పలువురు కోరారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం స్థానికులు మాట్లాడుతూ... కాలుష్య ప్రభావిత ప్రాంతాలైన ప్రశాంత్ నగర్, కరకవాగు, పునుకుల, రంగాపురం, సురారానికి చెందిన ఓసీ, బీసీ, ఎస్సీలకు కూడా బూడిద తరలింపునకు అనుమతి ఇవ్వాలన్నారు. బూడిద ఆధారిత ఉత్పత్తుల కోసం అప్పులు చేసి యూనిట్లు పెట్టుకున్నామని, ఇప్పుడు ముగ్గురికే అనుమతి ఇవ్వడంతో ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. ఇకనైనా అధికారులు తమ సమస్యను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. వైవీ.రెడ్డి, బి.రవి, భట్టు జవహర్‌లాల్, సామిశెట్టి శ్రీనివాసరావు, సురేష్, వెంకన్న పాల్గొన్నారు.


మాట్లాడుతున్న స్థానికులు

నూతన మండలాల ఏర్పాటుకు పోరాటం


నమోదు పత్రం అందజేస్తున్న నాయకులు

టేకులపల్లి: ఇల్లెందు నియోజకవర్గంలోని బోడు, కొమరారం నూతన మండలాల ఏర్పాటు కోసం పోరాటాలు చేస్తామని తెలంగాణ జన సమితి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ గోపగాని శంకర్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం టేకులపల్లి మండలంలో టీజేఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అక్టోబర్ 5లోపు సభ్యత్వాలను పూర్తి చేసుకుని జిల్లా ప్లీనరీ జరుపుకుని, జిల్లాకు పూర్తి స్థాయి కమిటీని ఎన్నుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో దేవదానం, భట్టు రాజేందర్, బెల్లంకొండ నాగేశ్వరరావు, మాన్‌సింగ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

పాల్వంచ: పట్టణంలోని కేఎస్‌పీ రోడ్డులో వాసవీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నవతా స్కూల్ 1992–93 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగక్షేమాలు తెలుసుకుని, అప్పటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. నాటి గురువులు బండి జానకీరాములు, ఎండి.జైనుల్లాబుద్దీన్, శంకర్, ఇంతియాజ్‌బేగం, శ్రీవాణి, మంగ, అంజలి, ఆంధ్రవాణి, పూర్వ విద్యార్థులు ప్రవీణ్, కిరణ్, హరికృష్ణ, సాయి శ్రీను, రమేష్, నారాయణ, మోహన్‌రావు, వీరయ్య, నరేందర్ రెడ్డి, కిషోర్, రత్నజీ, జయ ప్రకాష్, రామకృష్ణ, తులసీరాం, కవిత, కృష్ణకుమారి, శైలజ, స్మిత, ఇందు శ్రీ, లక్ష్మీ, విజయలక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పాల్వంచ: మున్సిపాలిటీ పరిధిలోని నవభారత్ బృందావన్ కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మెన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఆదివారం కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌ను కాలనీవాసులతో కలిసి విన్నవించారు. కాలనీలో అధికంగా కేటీపీఎస్ ఉద్యోగులు ఉంటున్నారని, ఇటీవల మురికి కాల్వలను కొందరు పూడ్చి వేసారని తెలిపారు. రోడ్లు, డ్రైయినేజీలు, తాగునీరు సరఫరా లేదని, అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. దీంతో కలెక్టర్ అక్కడే ఉన్న శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌రావుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాయకులు కొండం వెంకన్న, వై.వెంకటేశ్వర్లు, దారా చిరంజీవి పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ

పాల్వంచ: సీజనల్ వ్యాధులతో ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు వీరబ్రహ్మేందర్ ఆధ్వర్యాన ఆదివారం పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ పి.రాం ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేయగా శ్రీనివాస్, ల్యాబ్ ఇన్‌చార్జ్ శారద తదితరులు పాల్గొన్నారు.

ఏచూరికి నివాళి


నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

జూలూరుపాడు: సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెంలో నిర్వహించిన సీతారాం ఏచూరి సంతాప సభలో మండల నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బోడా వెంకట్, నాయకులు వల్లమల్ల చందర్‌రావు, బానోత్ మధు, పద్దం సుగుణ, బోడా అభిమిత్ర, ఎస్‌కె.మౌలాలీ, పెరుమాళ్ల పవన్, ఇస్లావత్ భద్రు, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ చీమలపాటి భిక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి రక్తదానం

జూలూరుపాడు: కొత్తగూడెం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తొమ్మిదేళ్ల చిన్నారికి మండలంలోని కాకర్ల గ్రామానికి చెందిన జిడుగు రాఘవ రక్తదానం చేశాడు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం గుంపెళ్లగూడెంకు చెందిన కోరుట్ల భవత వైరల్ ఫీవర్‌తో బాధపడుండగా ఐదు రోజుల క్రితం ఆస్పత్రిలో చేర్పించారు. ఈ మేరకు భవతకు ఓ-పాజిటివ్ రక్తం అత్యవసరం కావడంతో విషయం తెలుసుకున్న రాఘవ తన రక్తాన్ని దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు.

ఐఎన్‌టీయూసీ కృషితోనే బోనస్

- ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి: ఐఎన్‌టీయూసీ యూనియన్ సెక్రటరీ జనరల్, మినిమం వేజ్ కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ కృషి ఫలితంగానే సింగరేణి, కాంట్రాక్టు కార్మికులకు లాభాల బోనస్ ప్రకటించినట్టు ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లెందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె.వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం కేటీసీలో ఏర్పాటు చేసిన పిట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్మికులు ఎమ్మెల్యేను గజమాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంట్రాక్టు కార్మికులను గతంలో ఎవరూ గుర్తించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వారిని గుర్తించి వారికి కూడా లాభాల్లో వాటాను ప్రకటించినట్టు తెలిపారు. సింగరేణి కార్మికుల హక్కులకు వారికి న్యాయపరంగా రావాల్సిన ప్రతీ హక్కును వచ్చే విధంగా చూస్తామని, వారి భావాలను దృష్టిలో పెట్టుకుని వారికి ప్రతీ హక్కును నెరవేరుస్తామని స్పష్టం చేశారు. సొంత ఇంటి పథకం,పేర్క్స్ మీద ఆదాయపు పన్ను రీఎండర్స్‌మెంట్ తదితర అంశాలపై చర్చలు జరుగుతున్నాయన్నారు. ఇల్లందు ఏరియాలో ఉన్న పూసపల్లి మైన్‌కు క్లియరెన్స్ కూడా రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోరం సురేందర్, ఐఎన్‌టీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మహబూబ్, ఇల్లెందు ఏరియా బ్రాంచి సెక్రటరీ భూక్య నాగేశ్వరరావు, రాకం అశోక్, రామారావు, రాములు, బాసు, నవీన్, బాబురావు, శంకర్, సత్యనారాయణ, మంగీలాల్, రెడ్యా నాయక్, పోషాలు, గణేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానంతో మేలు..


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కొత్తగూడెంరూరల్: అన్నదానంతో మేలు జరుగుతుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. రుద్రంపూర్ గోపి ఏరియాలోని వినాయక మండపం వద్ద ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిమజ్జనం అనంతరం అన్నదానం నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోతుకూరి ధర్మారావు, ఏనుగుల అర్జున్‌రావు, బాల శౌరీ, నరసింహారావు, గూగులోతు కృష్ణనాయక్, విగ్నేష్‌నాయక్, భిక్షపతి, గుమ్మడి శ్రీను, సరిత, రవిగౌడ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..

సుజాతనగర్: మండలంలోని వేపలగడ్డకు చెందిన కీసర మాలకొండారెడ్డిని వైరా ఎమ్మెల్యే బానోత్ రాందాస్‌నాయక్ ఆదివారం పరామర్శించారు. మాలకొండారెడ్డి అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయన నివాసంలో పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. నాయకులు రెడ్డెం తులసిరెడ్డి, కృష్ణమోహన్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జీఎం జాన్ ఆనంద్

ఇల్లెందు: క్రీడాకారులు పోటీల్లో క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. ఆదివారం ఇల్లెందులో 24 ఏరియా సింగరేణి గ్రౌండ్‌లో జరిగిన డిపార్ట్‌మెంటల్ క్రికెట్ క్రీడను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడాకారులు ప్రతీ క్రీడలో తమ ప్రతిభను ప్రదర్శించి ఉత్తమ విజేతలుగా నిలవాలన్నారు. అంతకు ముందు క్రీడా పతాకం ఆవిష్కరించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఎస్ఈ నాగరాజు నాయక్, ఏఐటీయూసీ ప్రతినిధి బాలాజీ, ఐఎన్‌టీయూసీ ప్రతినిధి జె.వెంకటేశ్వర్లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక ప్రశాంతత


క్రీడాకారులను అభినందిస్తున్న శ్రీనివాసరావు

సింగరేణి(కొత్తగూడెం): క్రీడలతో శారీరక, మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వి.శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పరిధిలోని రీజియన్‌లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు (ప్రైవేట్) వారికి కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఈ నెల 19, 20 తేదీల్లో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో కార్పొరేట్ ఏరియా టీమ్ మొదటి స్థానంలో, కొత్తగూడెం ఏరియా టీం రెండో స్థానంలో నిలవగా కొత్తగూడెం ఏరియా టీంను ఆదివారం అభినందించారు. కాగా టీమ్ గెలిచిన షీల్డ్‌ను సిబ్బంది కోరిక మేరకు కార్యాలయంలో పెట్టారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుంకరి శ్రీను, సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

మహాసభలకు తరలిన ఆటో కార్మికులు


ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో కార్మికులు

జూలూరుపాడు: ఆదివారం కొత్తగూడెంలో ప్రారంభమైన తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) 3వ రాష్ట్ర మహాసభలకు మండలం నుంచి యూనియన్ నాయకులు, కార్మికులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జూలూరుపాడులో ఆటో కార్మికుల నిర్వహించిన ర్యాలీని సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.నాగుల్‌మీరా, ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు గార్లపాటి శివక్రిష్ణ, కార్యదర్శి చాంద్‌పాషా, మండల కార్యదర్శి నిమ్మటూరి లచ్చయ్య, గార్లపాటి వీరభద్రం, పానుగంటి మహేష్, బాపట్ల పూర్ణచందర్‌రావు, పత్తిపాటి మహేష్, సామేలు, ఇల్లంగి సుందర్‌రావు, నాగేశ్వరరావు, మోదుగు దానేలు, శివ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రవక్త ప్రవచనాలు ఆచరణీయం


ప్రవచనాలపై అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

ఇల్లెందు: ప్రపంచంలో చెడు పెరిగిపోతున్న తరుణంలో మానవాళికి మహ్మద్ ప్రవక్త ప్రవచనాలు ఎంతో అవసరం అని జమాతే ఇస్లామీ హింద్ ప్రతినిధులు సరాజ్ అహ్మద్, ముస్తాఫా, అనీఫ్ అహ్మద్‌లు తెలిపారు. ఆదివారం పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లల్లో కార్నర్ మీటింగ్‌లు ఏర్పాటు చేసి మహ్మద్ ప్రవక్త జన్మమాసం సందర్భంగా ఆయన ప్రవచనాలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు అబ్దుల్ హమీద్, అమీర్ భాషా, అబ్దుల్ సమద్, యాకుబ్ ఆలం తదితరులు పాల్గొన్నారు.

పల్లె పోరుకు అడుగులు

- 28న ఓటర్ల తుది జాబితా విడుదల

సుజాతనగర్: స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం వడివడిగా అడుగులేస్తోంది. ఇందులో భాగంగా అధికారులు గ్రామాల్లో ఓటర్ల సర్దుబాటు ప్రక్రియ ద్వారా ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లను ఒకే వార్డులో ఉంచారు. దీంతో ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆశావహులు ఓటర్ల ప్రసన్నం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల పదవీకాలం గత ఫిబ్రవరి 1న ముగిసిన విషయం తెలిసిందే. వారి పదవీకాలం ముగియడంతో 2వ తేదీ నుంచి ప్రత్యేకాధికారుల పాలన గ్రామాల్లో కొనసాగుతుంది. అయితే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికారులు పంచాయతీ ఎన్నికలకు సంబంధించి కసరత్తు మొదలు పెట్టారు. ఇందులో భాగంగానే మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఒక కుటుంబానికి సంబంధించిన వారి ఓట్లను ఒకే వార్డులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే ముసాయిదా జాబితా విడుదల చేసి అభ్యంతరాలను స్వీకరించారు. ఈ నెల 28న వార్డుల వారీగా తుది జాబితాను విడుదల చేయనున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ వార్డుల వారీగా ఓటర్ల సర్దుబాటు కార్యక్రమాన్ని పూర్తి చేశామని ఎంపీడీఓ బానోత్ భారతీ తెలిపారు. ఒకే కుటుంబానికి సంబంధించిన ఓటర్లు ఒకే వార్డులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, ఈ నెల 28న తుది జాబితాను విడుదల చేస్తామన్నారు.